14.7 కిలోల హాషిష్ ఆయిల్ పట్టివేత

- ఐదుగురు అరెస్టు

ప్రజాశక్తి - గొలుగొండ (అనకాపల్లి)

ఆటోలో అక్రమంగా తరలుతున్న 14.7 కిలోల హాషిష్ ఆయిల్‌ను గొలుగొండ మండలం చిన్నయ్యపాలెం శివారులో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి ఆటో, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నర్సీపట్నం డిఎస్‌పి పి.శ్రీనివాసరావు నర్సీపట్నం రూరల్ పోలీస్‌స్టేషన్ లో ఆ కేసు వివరాలు మంగళవారం వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... హాషిష్ అయిల్ తరలింపు విషయమై జిల్లా ఎస్‌పికి సమాచారం అందింది. నర్సీపట్నం రూరల్ సిఐ ఎల్.రేవతమ్మ, గొలుగొండ ఎస్ఐ పి.రామారావు, కృష్ణదేవిపేట ఎస్ఐ రుషికేశ్వరరావు ఆధ్వర్యంలో చిన్నయ్యపాలెం వద్ద వాహన తనిఖీలు చేపట్టగా ఆయిల్ పట్టుబడింది. నిందితులు ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతంలో తక్కువ ధరకు ఈ ఆయిల్ ను కొనుగోలు చేసి మైదాన ప్రాంతానికి తరలిస్తుండగా పోలీసులకు చిక్కారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో రోలుగుంట మండలం బుచ్చింపేటకు చెందిన రెడ్డి నరసింహమూర్తి, విశాఖ జిల్లా అగనంపూడికి చెందిన అంకంరెడ్డి నానాజీ, అక్కయ్యపాలేనికి చెందిన బాకురి లోవలక్ష్మి, అల్లూరి జిల్లా చింతపల్లి మండలం బలపంకు చెందిన కొర్రా వెంకటరావు, మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ రాళ్లగెడ్డకు చెందిన కొర్రా సాయి ఉన్నారు. మరో నిందితుడు పరారీలో ఉండటంతో ఆయన గురించి గాలిస్తున్నారు. పట్టుబడిన ఆయిల్ విలువ రూ.1.95 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

'స్పెషల్ టెట్'పై ఇన్ సర్వీస్ టీచర్ల సమరం

- యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- కలెక్టరేట్లు, డిఇఒ కార్యాలయాల ఎదుట నిరసన
- రద్దు చేయకుంటే 3న చలో విజయవాడ

పార్వతీపురంలో మెడకు ఉరితాడు వేసుకొని నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - యంత్రాంగం

స్పెషల్ టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిఇఒ, కలెక్టరేట్ల ఎదుట ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు మంగళవారం ఆందోళన చేపట్టారు. 40 శాతం అర్హత మార్కులతో ఆఫ్ లైన్ లో పరీక్ష నిర్వహించాలని, విద్యాహక్కు చట్టంలో సెక్షన్ 23(1)కు సవరణ చేయాలని, మాథ్స్, సైన్స్ టీచర్లకు వారి సబ్జెక్టుల్లోనే పరీక్ష నిర్వహించాలని నినదించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

విజయనగరం, పార్వతీపురం కలెక్టరేట్ల వద్ద ఉపాధ్యాయులు ధర్నాలు చేశారు. పార్వతీపురంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ రావు మాట్లాడుతూ...అన్ని అర్హతలతో వృత్తిలోకి వచ్చిన ఉపాధ్యాయులకు ఇప్పుడు టెట్ నిర్వహించడం సరికాదన్నారు. బోధన నుంచి తప్పించి వారిలో నైతిక స్థైర్యం దెబ్బతీసే విధంగా టెట్ పరీక్ష ఉందని విమర్శించారు. టెట్ ను రద్దు చేస్తూ తమిళనాడు అసెంబ్లీలో తీర్మానం చేశారని, మన రాష్ట్రంలో కూడా తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. టెట్ రద్దు చేయకుంటే సెప్టెంబర్ మూడున విద్యా శాఖ మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈనెల ఆఖరు వరకు అన్ని గ్రామాల్లో సైకిల్ యాత్ర నిర్వహించి సెప్టెంబర్ మూడున 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు.

కడప కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నానుద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజా మాట్లాడుతూ...ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు 40 శాతం అర్హత మార్కులతో, ఆఫ్ లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రమూ పరిగణలోకి తీసుకోకుండా పాత విధానాన్నే కొనసాగిస్తూ స్పెషల్ టెట్ పేరుతో నోటిఫికేషన్ జారీ చేయడం సహేతుకమైన చర్య కాదన్నారు.

కృష్ణా జిల్లా డిఇఒ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ఏ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ..

దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు పదవీ విరమణకు చేరువలో మళ్లీ పరీక్ష రాయాల్సి రావడం ఇబ్బందికరమన్నారు.కొత్త ఉద్యోగార్థులకు వర్తించే అర్హత మార్కులనే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు వర్తింపజేయడం సరికాదన్నారు. మ్యాథమెటిక్స్, సైన్స్ ఉపాధ్యాయులకు ఉమ్మడి పరీక్ష కాకుండా ఎవరి సబ్జెక్టులో వారికి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 26 నుంచి 30 వరకు జిల్లాల్లో బైక్ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు, సెప్టెంబర్ 3న చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. మంత్రి స్పందించకపోతే సెప్టెంబర్ నాలుగు నుంచి రాష్ట్ర కేంద్రంలో నిరవధిక నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

ఒంగోలులో యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రవి మాట్లాడుతూ...ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను స్పెషల్ టెట్ నుంచి పూర్తిగా మినహాయించాలని డిమాండ్ చేశారు.విశాఖ నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం, అనకాపల్లి జిల్లా కేంద్రంలోని డిఇఒ కార్యాలయం ఎదుట నిరసనలు తెలిపారు. పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డిఇఒ శ్రీరామచంద్రమూర్తికి వినతిపత్రం అందజేశారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో నిరసన తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిఇఒకు వినతిపత్రం అందజేశారు.

తిరుపతి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ...మండల స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ఇప్పటికే అనేక రకాలైన పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదని తెలిపారు. చిత్తూరు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ పాల్గొన్నారు. అనంతరం డిఇఒ కార్యాలయ ఎఒకు వినతి పత్రం అందించారు.

సమావేశంలో పాల్గొన్న డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాము, జి రామన్న

యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలి

- ఒకటి నుంచి నెల్లూరులో డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా సెప్టెంబరు ఒకటి నుంచి మూడో తేదీ వరకు నెల్లూరులో నిర్వహించనున్న డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎంతోకాలంగా ఎదురుచూసిన జాబ్ కేలండర్‌లో కేవలం 10,060 పోస్టులు ప్రకటించడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. మంత్రి లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామని, ప్రతియేటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు సుమారు 16 వేల పోస్టులతో ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ మినహా ఇతర నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి ఊసే ఎత్తడం లేదన్నారు. ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను 11,639 పెంచకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. డిఎస్‌సి పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో నిరుద్యోగులు నష్టపోతున్నందున ఉద్యోగాల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటు పేరుతో పెద్ద కార్పొరేట్ సంస్థలకు వేలాది ఎకరాల భూములు సేకరించి ఇస్తున్నా, స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడం లేదని విమర్శించారు. స్థానికంగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలను స్థానిక యువతకే కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన హామీల అమలు, ఖాళీ పోస్టుల భర్తీ, యువతను నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి మాఫియా నిర్మూలన కోసం రాబోయే కాలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. యువత హక్కులు, ఉద్యోగ, ఉపాధి కల్పన వంటి అంశాలపై నెల్లూరు రాష్ట్ర మహాసభల్లో విస్తృతంగా చర్చిస్తామని చెప్పారు. నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరనాల శివకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఎఫ్ బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ, అబ్దుల్లా, రాఘవేంద్ర, చిన్ని, శివ, పిచ్చయ్య, కృష్ణకాంత్, ఆంజనేయరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రియాంక కేసులో బెయిల్‌పై తీర్పు వాయిదా

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం సిటీ

డాక్టర్ ప్రియాంక మృతి కేసులో నిందితులు పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌పై తీర్పును న్యాయమూర్తి ఈ నెల 28కి వాయిదా వేశారు.ఈ కేసులో నిందితులైన సురవరపు దస్వంత్, దేశాబత్తుల ఆంధ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్ ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. వారు పెట్టుకున్న బెయిల్ పిటిషన్ పై జిల్లా కోర్టులో మంగళవారం వాదనలు జరిగాయి. బెయిల్‌పై ఈ నెల 28న ఆదేశాలు ఇస్తామని న్యాయమూర్తి వాయిదా వేశారు. ఈ నెల 3న జిల్లాలోని ప్రసాదిత్య మాల్ వద్ద డాక్టర్ ప్రియాంక స్నేహితునితో స్కూటర్‌పై వెళుతున్న సమయంలో మద్యం సేవించి ఉన్న దస్వంత్, ఆంధ్రూ జోసెఫ్ ఎడ్వర్డ్‌లు కారుతో వారి వాహనాన్ని రెండుసార్లు ఢీకొట్టారు. కింద పడిన డాక్టర్ ప్రియాంక తల మీదుగా కారును పోనివ్వడంతో ఆమె మృతి చెందిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయనే వార్తలు వినిపించాయి. దీంతో ఎట్టకేలకు నిందితులను పోలీసులు ఈ నెల 8న అరెస్టు చేశారు. అప్పటి నుంచి నిందితులు రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు.

పారదర్శకంగా దర్యాప్తు జరపాలి - ప్రియాంక కుటుంబ సభ్యుల డిమాండ్

తన కుమార్తె డాక్టర్ ప్రియాంక దుర్మరణం చెందిన కేసులో ఎలాంటి రాజకీయ, ఇతర ప్రలోభాలకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి దోషులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ప్రియాంక తండ్రి వెంకటేష్, కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. రాజమహేంద్రవరంలోని ప్రకాశ్ నగర్ పోలీసులను మంగళవారం వారు కలిశారు. అనంతరం వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ తమ కుమార్తెకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నిందితులకు మరణశిక్ష పడాలని కోరుకుంటున్నామన్నారు. న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. ఘటన జరిగినప్పటి నుంచి మాల్ యాజమాన్యం తమ కుటుంబాన్ని సంప్రదించకపోవడం, ఎలాంటి నివేదిక ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో మరెవరికీ జరగకుండా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరిపి నిందితులకు కఠిన శిక్ష వేసి సమాజానికి గట్టి సందేశం ఇవ్వాలని కోరారు. సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, ఇతర ప్రజాప్రతినిధులను కలిసి తమ సమస్యను వివరిస్తామని తెలిపారు. దర్యాప్తు తప్పుదారి పట్టించే ప్రయత్నం జరిగినా, ప్రభుత్వం నుంచి సరైన స్పందన రాకపోయినా మళ్లీ రాజమహేంద్రవరానికి వచ్చి ప్రజా సంఘాలు, ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ తదితర సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

5 నెలల క్రితం ఏర్పాటైన కంపెనీకి వేల కోట్ల రాయితీలా ?

- డేటా సెంటర్‌కు కేటాయింపులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఇఎఎస్.శర్మ లేఖ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

కేవలం ఐదు నెలల క్రితం ఏర్పాటైన ఓ ప్రైవేటు సంస్థకు వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ రాయితీలు కల్పించడం తీవ్ర అభ్యంతరకరమని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా పునఃపరిశీలన చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌కు ఆయన లేఖ రాశారు.

ఆ వివరాలను మీడియాకు మంగళవారం వెల్లడించారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నప్పటికీ స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, పర్యావరణ నిబంధనలు, చట్టపరమైన అంశాలను విస్మరిస్తూ భారీ సామర్థ్యం కలిగిన ఎఐ డేటా సెంటర్లకు అనుమతులివ్వడం సరికాదని శర్మ తన లేఖలో పేర్కొన్నారు. 2026 మార్చి 11న రిజిస్టర్ అయిన ఎఎం ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఐటి శాఖ జారీ చేసిన జిఒ ఎంఎస్ నెంబర్ 59 (తేదీ 22-08-2026) ద్వారా 512 మెగావాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్ ఏర్పాటుకు అనుమతి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. భీమునిపట్నం మండలం అమనాం గ్రామంలో ఎకరాకు సుమారు రూ.6 కోట్ల విలువైన భూమికి 25 శాతం రాయితీ కల్పించారని, దీని ద్వారా భూమి విలువపైనే రూ.600 కోట్లకు పైగా ప్రయోజనం కలిగే అవకాశం ఉందని శర్మ పేర్కొన్నారు. భూమి రాయితీతో పాటు సంస్థకు ప్రభుత్వం మరో రూ.5,176 కోట్ల మేర వివిధ రాయితీలు కల్పించినట్లు ఆయన లేఖలో ప్రస్తావించారు. భారీ నీటి అవసరాలు కలిగిన డేటా సెంటర్లకు ఇలాంటి హామీలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో స్థానిక ప్రజలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ HINDUJA HOUSING FINANCE LIMITED
కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600 015.
అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనను చూడండి)
శ్రీ.రఘు బి ఎస్ (జెఆర్ఎమ్) మొ.నం.: 9886273806, శ్రీ.రామకృష్ణ మూర్తి (ఆర్ఎల్ఎమ్), మొ.నం.: 9515154512.

ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ నోటీసు (అనుబంధం-4-ఎ) (రూల్ 8 (6))

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్) 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600 015 వద్ద దీని కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్డు నం.1, లయోలా కాలేజీ మెయిన్ గేట్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 వద్ద ఉన్న దీని శాఖా కార్యాలయానికి తనఖా పెట్టిన స్థిరాస్తి యొక్క విక్రయం. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై 'చట్టం') క్రింద అయితే, హెచ్‌హెచ్ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఎఓ") క్రింది రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన దిగువ ఆస్తి/స్తులను స్వాధీనం చేసుకున్నారు. రియలైజేషన్ కొరకు "ఎక్కడ ఉంది అక్కడే మరియు ఉన్నది ఉన్నట్లుగా" ప్రాతిపదికన దానిపై విక్రయించే హక్కుతో వెబ్‌సైట్ www.bankeauctions.com లో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువసంతకందారు విక్రయం చేయబడుతుంది.

ఆస్తి తనిఖీ తేది : 01.10.2026, ఉ.11.00 గం.- 14.00 గం.	ఇఎమ్‌డి చివరి తేది : 08.10.2026, సా.5 గం. వరకు
ఇ వేలం తేది/సమయం : 09.10.2026, ఉ.11.00 గం.-13.00 గం.	బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	స్వాధీనత తేది 12.03.2026	రిజర్వు ధర Rs.14,47,900/-	తేది 20.08.2026 నాటికి మొత్తం బకాయి
1	1. శ్రీ.బోయ మహానంది, తండ్రి.పెద్ద నారప్ప.... రుణగ్రహీత, 2. శ్రీమతి.బోయ లలిత, భర్త.బోయ మహానంది.... సహ రుణగ్రహీత, అందరి నివాసం : హౌ.నం.13-165ఎ-4, పాత శివాలయం, గుంతకల్లు టౌన్, అనంతపురం జిల్లా-515801. లోన్ నం.: AP/ANP/ANPR/A000000372	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం : 09.12.2025 మరియు రూ.6,16,003/- (ఆరు లక్షల పదహారు వేల మూడు రూపాయలు మాత్రమే)	బయానా మొత్తం (ఇఎమ్‌డి) Rs. 1,44,790/-	రూ.6,21,992/-

స్థిరాస్తి వివరణ : అనంతపురం రెవెన్యూ డివిజన్ మరియు జిల్లా, గుంతకల్లు ఎస్ఆర్ఓ మరియు ఎస్‌డిఓ, గుంతకల్లు మున్సిపాలిటీ పరిధి మరియు మండలం, తిమ్మనచెర్ల గ్రామం యొక్క సర్వే నం.330, బి.టి.పక్కీరప్ప కాలనీ, 13వ వార్డు, హౌ.నం.13/256-1ఎ మొత్తం ఆ భాగం మరియు పార్సిల్ కొలిచే పరిధి 67.55 చ.గ.లు., ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ : 494 చ.అ.లు. హద్దులు : తూర్పు : జీవరత్నం ఇల్లు, పడమర : లలిత ఇల్లు, ఉత్తరం : ఫరీదా బాను ఇల్లు మరియు సందు, దక్షిణం: విశాల్ అక్షయ్ ఇల్లు.

చెల్లింపు మోడ్ : 'హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్'కు అనుకూలంగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా అన్నీ చెల్లింపులు విజయవాడ వద్ద చెల్లించబడతాయి లేదా ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి ద్వారా చెల్లించబడతాయి. అకౌంట్ వివరాలు (క్రింది విధంగా : ఎ) అకౌంట్ పేరు : హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు : హెచ్‌డిఎఫ్‌సి, సి) అకౌంట్ నం. పైన ఇవ్వబడింది, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్ : HDFC0004989.

ఆన్‌లైన్ ఇ-వేలం విక్రయం యొక్క నియమాలు & నిబంధనలు : 1. ఆస్తి "ఎక్కడ ఉందో అక్కడే, ఉన్నది ఉన్నట్లుగా మరియు రిసోర్స్ లేకుండా ప్రాతిపదికన" విక్రయించబడుతుంది. అటువంటి అమ్మకం ఏలాంటి హామీలు మరియు నష్టపరిహారం లేకుండా ఉంటుంది. 2. ఆస్తి/సెట్స్ వివరాలు (అనగా., విస్తీర్ణం మరియు కొలతలు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంత వరకు ఇ-వేలం అమ్మకం ప్రకటనలో సూచించబడినవి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ ఏవేని లోపాలు, తప్పులకు జవాబుదారు కారు. వాస్తవ విస్తీర్ణం మరియు కొలతలు మారవచ్చును. 3. ఇ-వేలం అమ్మకం ప్రకటన సాధారణ ప్రజలు వారి బిడ్స్‌ను దాఖలు చేయుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా జారీచేయబడింద్ మరియు దానికి సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదేని నిబద్ధత లేదా ఏదేని బాధ్యత తీసుకోరు. ఆసక్తిగల బిడ్డర్లు టైటిల్ డీడ్స్ కాపీలు మరియు ఆస్తి పై విచారణలు/ ఏవేని డిలిగెన్స్‌ను స్వంతంగా విచారణ జరుపుకొని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బిడ్స్ దాఖలు చేయవలెను. 4. వేలం/బిడ్డింగ్ కేవలం "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ విధానం" ద్వారా వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్.సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎవరైతే ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా వేలం యొక్క అన్నీ ఏర్పాట్లును నిర్వహిస్తున్నారో వారి ద్వారా వేలం నిర్వహించబడుతుంది. 5. బిడ్డరుదారులు వారు ఉన్న చోటు నుండే బిడ్డింగ్ కొరకు ఇ-వేలంలో పాల్గొనవచ్చును. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, స్వంత సిస్టమ్ క్రాష్, పవర్ ఫెయిలూర్ మొదలైన వాటిపట్ల సెక్యూర్డ్ క్రెడిటర్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యులు కారు. 6. వివరాలు, సహకారం, విధానం మరియు ఇ-వేలం పై ఆన్‌లైన్ బిడ్డింగ్ కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు, సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్ 44 గుర్‌గావ్ హర్యానా-122003 (సంప్రదించాల్సిన నం. 7291981124,25,26,) సపోర్టు ఇ.మెయిల్ :Support@bankeauctions.com, శ్రీ.పి.ధరణీ కృష్ణ మొబైల్ నం.9948182222. ఇ మెయిల్ : andhra@c1india.com ను సంప్రదించవచ్చును. 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనుట కొరకు ఆసక్తిగల బిడ్డరుదారులు వారి పేర్లను తప్పనిసరిగా https://www.bankeauctions.com వద్ద నమోదుచేసుకోవలసిందిగా కోరడమైనది. ... 8. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు, ఆసక్తిగల బిడ్డరుదారులు తిరిగి ఇవ్వబడు ధరావత్తు ఇఎమ్‌డి రిజర్వు ధరలో 10%గా (పై పేర్కొన్నట్లుగా)ను బిడ్డరుదారులు 08-అక్టోబరు-2026న లేదా ముందుగా "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిమాండ్ డ్రాఫ్ట్/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా చెల్లించవలెను. 9. ... హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, రీజనల్ కార్యాలయం : డో.నం.54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్డు నం.1, లయోలా కాలేజీ మెయిన్ గేట్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 వద్దకు 08-అక్టోబరు-2026న సా॥05:00గం.లలోగా దాఖలు చేయవలెను. ... 10.-23. ... 24. తదుపరి వివరాలు మరియు సందేహాలు కొరకు, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ.సి.నరసింహులు, మొ. నం.9885649400, వి.మస్తాన్ వలి-8885602419, శ్రీ.రామకృష్ణ మూర్తి-9515154512 లను సంప్రదించవచ్చు. 25. పై పేర్కొన్న తేదీ/ప్రదేశంలో వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)ను ప్రకారం పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులుకు ఇది 30 (ముప్పై) రోజుల ముందస్తు ప్రకటనగా భావించవలెను.

ప్రత్యేక సూచనలు/హెచ్చరికలు: బిడ్డరుదారులు తమ సొంత ప్రయోజనం దృష్ట్యా చివరి నిమిషాలు/ సెకెన్లలో బిడ్‌వేయుటను నివారించాలి. ... విజయవంతంగా పాల్గొనగలిగేలా, బ్యాకప్ విద్యుత్ సరఫరా మరియు ఇతర అవసరమైన ఏర్పాట్లు లేదా ప్రత్యామ్నాయాలను సిద్ధం చేసుకోవాల్సిందిగా బిడ్డరుదారులను కోరడమైనది.

ప్రదేశం : కర్నూలు తేది : 25.08.2026 — సం/- అధీకృత అధికారి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ Muthoot Homefin
కార్పొరేట్ కార్యాలయం : యూనిట్ నం.19-ఎని, 19వ అంతస్తు, ది రూబీ, సేనాపతి బాపట్ మార్గ్, రూపారెల్ కాలేజీ వద్ద, దాదర్ (పశ్చిమం), ముంబై, మహారాష్ట్ర-400 028.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 (2) క్రింద.

దిగువసంతకందారు అయిన ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్ (ఎమ్‌హెచ్ఐఎల్) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13 (2) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేస్తూ క్రింద పేర్కొన్న రుణగ్రహీత/లు ("సదరు రుణగ్రహీత"), దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగింది.

పై దానిని అనుసరించి, ఇవ్వబడిన నోటీసు ప్రకారం, మరొకసారి, రుణగ్రహీతలను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోగా ఎమ్‌హెచ్ఐఎల్‌కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది, పేర్కొన్న సంబంధిత తేదీల నుండి డిమాండ్ నోటీసులో వివరించిన సంవత్సరానికి 2% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందం మరియు ఇతర డాక్యుమెంట్లు/రాతపూర్వకాలు చదువుకోవలెను, ఏదైన సదరు రుణగ్రహీతల చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత రుణగ్రహీతలు ఎమ్‌హెచ్ఐఎల్‌కు తాకట్టుపెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూరిటీ ఆస్తులు దిగువన ఇవ్వడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు పేరు/లోను ఖాతా నం./శాఖ	బకాయి మొత్తం (రూ.)	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ అస్సెట్ (స్థిరాస్తి) వివరణ
1.	తులసీ అనిత/ మిడదాల హరినాథ్/ ANA-NHL-000398/ అనంతపురం	రూ. 17,40,743/- (పదిహేడు లక్షల నలభై వేల ఏడు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)	23-Jul-2026	అనంతపురం జిల్లా, ఆర్.డి.అనంతపురం, ఎస్.ఆర్.డి. పమిడి పరిధిలోని గార్లదిన్నె గ్రామ పొలం మరియు గ్రామ పంచాయతీ ఏరియా వద్ద ఉన్న ఆస్తితో క్రింది విధమైన వివరణ : బాబు : ప్రభుత్వ బీడు, సర్వే నం.421, ఎ.లు. 3-15 పైకి పరిధి : 68.25 చ.గ.లు. హద్దులు : తూర్పు : టి.అవినాష్ ఓపెన్ సైట్, పడమర : రోడ్డు, ఉత్తరం : హుసేన్ పీరా మరియు టి.అవినాష్ ప్లాట్‌కు దారితీసే 4 అ.లు. దారి, దక్షిణం : ముంతాజ్ ప్లాట్. మొత్తం పరిధి : 68.25 చ.గ.లు.

ఎమ్‌హెచ్ఐఎల్ కు రుణగ్రహీతలు తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పై సెక్యూర్డ్ అసెట్స్‌కు వ్యతిరేకంగా చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఎమ్‌హెచ్ఐఎల్ తదుపరి చర్యలు చేపడుతుంది. సంబంధిత రుణగ్రహీతలు ఖర్చులు మరియు పర్యవసనాలకు మొత్తం బాధ్యత వహించగలరు. సదరు రుణగ్రహీతలు ఎమ్‌హెచ్ఐఎల్ ను సంప్రదించకుండా పైన వివరించిన అసులను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నుండి నిషేదించడమైనది. ఏ వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించినట్లయితే, అలాచేయుటకు ప్రేరేపించినట్లయితే వారికి ఇక్కడ పేర్కొన్న చట్టం లేదా రూల్స్ క్రింద చట్టబద్ధంగా జైలు శిక్ష/లేదా జరిమానా విధింపబడుతాయి.

తేది : 26 ఆగస్టు, 2026
ప్రదేశం : అనంతపురం
సం/- అధీకృత అధికారి ముత్తూట్ హోమ్‌ఫిన్ (ఇండియా) లిమిటెడ్

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్. HDFC BANK We understand your world
40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కిల్ రోడ్, విజయవాడ - 520010.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద
కు.
1. కార్తీక్ ఎంటర్‌ప్రైజెస్, దీని యజమాని శ్రీ టి. వెంకట రమణ గారి ద్వారా ప్రాతినిధ్యం వహించబడుతోంది, నం. 2-144-ఎ, దర్గా పేట, పెనుకొండ (రూరల్), పెనుకొండ, అనంతపురం, ఆంధ్రప్రదేశ్ – 515 110. (రుణగ్రహీత)
2. శ్రీ.టి వెంకట రమణ, తండ్రి. శ్రీ. తుపాకుల వెంకటేశ్వర్లు, డి. నెం. 1 3547, పంపన్న గౌడ్ కాలనీ, ఎమ్మిగనూర్ కర్నూల్, ఆంధ్రప్రదేశ్-518360 (సహ-రుణగ్రహీత)
3. శ్రీ. తుపాకుల వెంకటేశ్వర్లు, తండ్రి. శ్రీ. తుపాకుల ద్వారక, డి. నెం. 1 3547, పంపన్న గౌడ్ కాలనీ, ఎమ్మిగనూర్ కర్నూల్. ఆంధ్రప్రదేశ్-518360 (సహ-రుణగ్రహీత/తనఖాదారు)
డియర్ సర్/మేడమ్,
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అనంతపురం శాఖ ద్వారా మీకు మంజూరు చేయబడిన ఖాతా సంఖ్య 83130336 కింద, 01-08-2026 నాటికి భవిష్యత్తు వడ్డీతో సహా రూ. 8,28,171.00 (ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల నూట డెబ్బై ఒక రూపాయలు మాత్రమే) బ్యాంకుకు చెల్లించవలసి ఉంది. ... పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) కింద గల హక్కులలో అన్నింటినీ లేదా ఏవైనా హక్కులను బ్యాంక్ వినియోగించుకుంటుంది. ...

ప్రదేశం: విజయవాడ
తేదీ: 21-08-2026
సంతకం/- , అధీకృత అధికారి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్,

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Tender Notice No.03/2026-27/CE(GVMC)/SE -GWK/E.E-GWK, Dt:24-08-2026

No. of Works	: 1 Nos
Value of Works	: Rs.854.62 Lakhs
Down Load Starting Date	: 25.08.2026 @ 02.00 P.M.,
Down Load Ending Date	: 08.09.2026 @ 03.00 P.M.,

Note: Further details @ www.ape.procurement.gov.in
O/o CE (GVMC) or EE-Gwk (Contact No.98489 33235) For Commissioner, GVMC

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్12 క్రింద)
స్పెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ యొక్క వాటాదారులకు గమనిక
(ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది)

క్ర. సం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	స్పెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది)
2.	కార్పొరేట్ డెటార్‌గా ఇన్‌కార్పొరేషన్ తేది	02.05.1988
3.	కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేషన్ అయిన/ నమోదైన అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్, తెలంగాణ (కంపెనీల చట్టం, 1956 క్రింద స్థాపించబడింది)
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./కార్పొరేట్ డెటార్ యొక్క పరిమిత లియబిలిటీ గుర్తింపు నెం.	U28120TG1988PLC008610
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయము మరియు ప్రధాన కార్యాలయము (ఏదైన ఉంటే) యొక్క చిరునామా	నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం: అడ్మిన్ బిల్డింగ్, ఈస్ట్ వింగ్, సర్వే నెం. 197, 198(పి), 207(పి) & 251(పి), శేరిపల్లి గ్రా., భూత్‌పూర్ మం॥, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ - 509 382
6.	దివాల తీర్మాన ప్రక్రియ ముగింపు తేది	08.04.2021 (ఐఎ నెం. 981/2020లో పరిష్కార ప్రణాళికను ఆమోదిస్తూ గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వు తేది)
7.	కార్పొరేట్ డెటార్ యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేది	21.08.2026 (24.08.2026న అందిన ఉత్తర్వు కాపీ)
8.	లిక్విడేటర్‌గా వ్యవహరిస్తున్న దివాల నిపుణుని పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	సిఎస్ డా॥ ఆహ్లాదరావు ఉమ్మెంతల IBBI Regn. No.: IBBI/IPA-002/IP-N00074/2017-2018/10172
9.	బోర్డు వద్ద నమోదు చేయబడిన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ప్లాట్ నెం. 113, బ్లాక్-బి, శ్రీ దత్త సాయి కమర్షియల్ కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్, మెట్రో పిల్లర్ నెం. 1096/1097కు ఆనుకొని, తపాలా దుకాణ్క్ సెంటర్ ప్రక్కన, హైదరాబాద్, తెలంగాణ-500020 ఇ-మెయిల్: rp.ahaladarao@gmail.com
10	లిక్విడేటర్‌తో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	ప్లాట్ నెం. 113, బ్లాక్-బి, శ్రీ దత్త సాయి కమర్షియల్ కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్, మెట్రో పిల్లర్ నెం. 1096/1097కు ఆనుకొని, తపాలా దుకాణ్క్ సెంటర్ ప్రక్కన, హైదరాబాద్, తెలంగాణ-500020 ఇ-మెయిల్: smpl.resolution@gmail.com & rp.ahaladarao@gmail.com. 040-27623101
11	కంపెనీకి సంబంధించిన అకౌంట్ల పుస్తకాలను నిర్వహించే చిరునామా	నెం. 54/111, ఉధుమాన్ లా హౌస్, రూము నెం. 4, మొదటి అంతస్తు, అర్మేనియన్ వీధి, చెన్నై జి.పి.ఓ., చెన్నై, తమిళనాడు, ఇండియా-600001.
12	క్లెయిమ్‌ల దాఖలు కొరకు ఆఖరి తేది	07.09.2026

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-2 వారు CP (IB) No. 666/7/HDB/2018 లోని IA (IBC) (Liq.) No. 08 of 2025 పై 21.08.2026న జారీ చేసిన ఉత్తర్వు ద్వారా దాని ధృవీకరించబడిన కాపీని లిక్విడేటర్ 24.08.2026న స్వీకరించారు, ... లిక్విడేషన్ ప్రారంభ తేది 21.08.2026. M/s. స్పెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది) యొక్క వాటాదారులు, లిక్విడేషన్ ప్రారంభ తేదీ (ఆర్డర్ కాపీ అందిన తేదీ) నుండి పద్నాలుగు రోజులు అయిన 07.09.2026 లోపు తమ క్లెయిమ్‌లను సమర్పించాలని ఇందుమూలంగా కోరడమైనది. ... క్లెయిమ్‌ల యొక్క తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే రుజువుల దాఖలు చేస్తే జరిమానాలు విధించబడుతుంది.

సం/- సిఎస్ డా॥ ఆహ్లాదరావు ఉమ్మెంతల
లిక్విడేటర్-స్పెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
(ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది)
IBBI Regn. No.: IBBI/IPA-002/IP-N00074/2017-2018/10172
AFA 27.11.2025 నుండి 31.12.2026 వరకు చెల్లుబాటులో ఉంటుంది
ఇ-మెయిల్: rp.ahaladarao@gmail.com, 040-27623101
తేది: 25.08.2026, ప్రదేశం: హైదరాబాద్

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ Chola Enter a better life
కార్పొరేట్ కార్యాలయం: "చోళ క్రెస్ట్", సి54 మరియు సి55, బి-4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032
శాఖా కార్యాలయం: సెంట్రా టవర్స్, నెం.12/4, 3వ మరియు 4వ అంతస్తు, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010. సంప్రదించండి: శ్రీ. త్యాగరాజన్, మహమ్మద్ రఫీస్ మాక్. మొబైల్ నం.8124000030 / 6374845616.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టినట్లు సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ తాకట్టు పెట్టిన వారు (లు)కి నోటీసు ఇవ్వబడినదేమనగా, చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి లాంఛనప్రాయంగా స్వాధీనం తీసుకున్న దాన్ని ఇకపై చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా సూచించబడుతుంది. తాకట్టు ఆస్తులు "ఏది ఉంటే అదే" "ఏమి ఉన్నాయో వాటినే" మరియు "ఎక్కడ ఉన్నాయో అక్కడే" పద్ధతిలో ఇ-వేలం ద్వారా విక్రయించబడతాయి.
పబ్లిక్ ఈ-వేలం ను మేము వెబ్‌సైట్ https://bankauctions.in/ ద్వారా నిర్వహించబోతున్నామని దీని ద్వారా సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

ఇ-వేలం తేదీ మరియు సమయం: 06-10-2026న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు (ప్రతిసారీ 3 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)
ఇఎమ్‌డి సమర్పణ: 05-10-2026 (సాయంత్రం 5:30 గంటల వరకు). తనిఖీ తేదీలు: 28-09-2026 మరియు 29-09-2026 (ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు)

1 లోన్ ఖాతా నం. X0HENAN00003352349 మరియుHE01NAN00000070107:
రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు: 1) పఠాన్ అన్వర్ సదక్ అహమద్, 2) హసీనా పఠాన్, 3) జాఫర్ సదక్ పఠాన్, నెం.1 నుండి 3 వరకు : డి.నం.12-1-396-2, అశోక్ నగర్, 1వ క్రాస్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001.
4) మెసర్స్. రజా ఎంటర్‌ప్రైజెస్, 13/3/274, ఆర్.ఎఫ్.రోడ్, ఎదురుగా. చక్రవర్తి టవర్స్, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515001. సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు ప్రకారం తేదీ మరియు మొత్తం: 09-09-2025 మరియు రూ. 77,50,173/-, 09-09-2025 నాటికి. ఆస్తి వివరాలు: ఆస్తి పఠాన్ అన్వర్ సాదిక్ అహ్మద్ (దరఖాస్తుదారు)కు చెందినది: అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అశోక్ నగర్, ఉర్దూ పాఠశాల దగ్గర, అశోక్ నగర్, అనంతపురం జిల్లా - 515001, ఆంధ్రప్రదేశ్ చిరునామాలో గల ఇంటి సంబర్ 12-1-396-2 కలిగిన అస్తి - అంటే సర్వే సంబర్ 2134, ఎల్.పి. సంబర్ 322/80, ప్లాట్ నంబర్ 13 పరిధిలో, 240 చదరపు గజాల విస్తీర్ణం మరియు 2397 చదరపు అడుగుల నిర్మిత ప్రాంతం కలిగిన ఆస్తిని, అనంతపురం సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 09.12.2019న రిజిస్టర్ అయిన 14669/2019 నంబర్ గల బహుమాన పత్రం ద్వారా పొందబడినది; మరియు ఈ భూమి యొక్క సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, తూర్పు: ప్లాట్ నం. 14, పడమర: ప్లాట్ నం. 12. ఆర్‌సిసి 1216 చదరపు అడుగులు + 416 చదరపు అడుగులు + షెడ్ - 800 చదరపు అడుగులు.

రిజర్వ్ ధర: రూ.1,57,00,000/- ధరావతు: రూ.15,70,000/- బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1,00,000/-

1.ఆసక్తిగల పాల్గొనేవారు / బిడ్డర్లు అందరూ వెబ్‌సైట్ https://bankauctions.in/ & www.cholamandalam.com/news/auction-notices ను సందర్శించవలసిందిగా అభ్యర్థించబడ్డారు. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, కాబోయే బిడ్డర్లు సంప్రదించవచ్చు శ్రీ. మహమ్మద్ రఫీస్-81240 00030/6374845616, మెసెర్స్. 4 క్లోజర్.; రేఖ ఫోన్ నం. ఫోన్ నెం. 8142000064, ఇ మెయిల్ : CholaAuctionLAP@chola.murugappa.com.
2. నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం ఇ-వేలంలో పాల్గొనడానికి https://bankauctions.in&www.cholamandalam.com/news/auction-notices
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) కింద ఇది చట్టబద్ధమైన 30 రోజుల విక్రయ నోటీసు కూడా

తేదీ: 26-08-2026,
ప్రదేశం: అనంతపురం జిల్లా
సం /- అధీకృత అధికారి, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

CMYK